ChimataMusic.com
Patha Patala Parnasala

# చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా

చిత్రం: ముక్కుపుడక (1983)

పాడినవారు: బాలు, జానకి

సంగీతం: జె.వి.రాఘవులు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా

గోరువెచ్చగా.. గుండె విచ్చగా

చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా

గోరువెచ్చగా.. గుండె విచ్చగా

ChimataMusic.com
Patha Patala Parnasala

చేరుకో సరాగిణీ.. చేరుకో తరంగిణీ

చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా

గోరువెచ్చగా.. గుండె విచ్చగా

చరణం 1:

అల్లన ఉదయించే ప్రతి కిరణం.. చల్లగ చలియించే నీ చరణం

నింగిని విహరించే ప్రతి మేఘం.. పొంగిన ప్రేమకు సందేశం

ఊహలే ఊసులై

ఆశలే బాసలై

హేహే.. ఊహలే ఊసులై

ఆశలే బాసలై

మధువులు చిలుకగ.. మధురిమలొలుకగ.. ప్రణయవేద మంత్రమేదో పలుకగ

చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా

ఆ హో హ హో..గోరువెచ్చగా.. గుండె విచ్చగా
చేరుకో సరాగిణీ.. చేరుకో తరంగిణీ
చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా

గోరువెచ్చగా.. గుండె విచ్చగా

<u>చరణం 2:</u>

వలచిన జంటను కనగానే.. చిలకలకే కన్ను చెదిరింది
కవితలకందని పలుకులలో.. కమ్మని దీవెన తొణికింది

కడలియే గగనమై
గగనమే కడలిఐ
ఆ.. హో.. కడలియే గగనమై
గగనమే కడలిఐ

ChimataMusic.com
Patha Patala Parnasala

సహచరి నడకల.. స్వరఝరి తొణకగ.. సరస రమ్య దివ్యసీమ నిలుపగ

చినుకు చినుకుగా.. చిగురు మెత్తగా
గోరువెచ్చగా.. గుండె విచ్చగా
చేరుకో సరాగిణీ.. చేరుకో తరంగిణీ

చినుకు చినుకుగా..హ హ హో.. చిగురు మెత్తగా
గోరువెచ్చగా.. గుండె విచ్చగా